గోవిందరాజ సత్రాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ విధుల్లోకి చేర్చుకోవాలి

టిటిడి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎంపిక

పోరాటానికి సన్నద్ధం కండని ప్రకటించిన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి: టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ గా గోవిందరాజస్వామి సత్రాలలో పనిచేస్తున్న 54 మంది కాంట్రాక్ట్ కార్మికులను అకస్మాత్తుగా విధుల నుంచి తొలగించడం చాలా దుర్మార్గమని వారందరినీ వెంటనే ఎక్కడో ఒక దగ్గర వారికి ఉపాధి కల్పించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుంది. అందుకు ప్రణాళిక ని రూపొందిస్తామని ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ తెలిపారు. టిటిడిలో కాంట్రాక్ట్ కార్మికులుగా వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని వారు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అనేక ఇబ్బందులు పడుతున్నారని నెలవారి జీతాలు రెగ్యులర్ గా రావడం లేదని, ఈఎస్ఐ -పిఎఫ్ సౌకర్యం లేదని, వీరి సమస్యలన్నింటినీ టీటీడీ యాజమాన్యం పట్టించుకోవాలని కొంతమందిని శ్రీ లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ లో కలిపారని కొంతమందిని కలపకుండా ఇబ్బందులు పాలు చేస్తున్నారని కాంటాక్ట్ కార్మికులకు రకరకాల జీతాలు రకరకాల పేర్లతో రకరకాల సంభావనల పేరుతో అనేక రకాల జీతాలు టీటీడీలో ఉన్నాయని ఇది సరైనది కాదని ధర్మాన్ని రక్షించండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుందని నిత్యం నిరంతరం ప్రచారం చేసే టిటిడి లో కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఇలాంటి వివక్షతలు చూపడం సరైనది కాదని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చెప్పిన విధంగా కాంటాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండాలని ఈఎస్ఐ-పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అందరికీ బస్సు పాసులు ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు. అలా కాకుండా టీటీడీ కాంటాక్ట్ కార్మికులలో ఏ ఒక్కరిని విధులలో నుంచి తొలగించినా ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని వారి పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుంది అని ఆయన అన్నారు.తిరుపతి గోవిందరాజస్వామి సత్రాల్లో పనిచేస్తున్న 54 మంది టీటీడీ కాంటాక్ట్ కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం సరైనది కాదని వెంటనే వారందరినీ విధుల్లోకి తీసుకోవాలి అని టిటిడి కాంట్రాక్టర్‌ను ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా గోవిందరాజ స్వామి సత్రాలలో పనిచేస్తున్న 54 మందితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. గోవిందరాజస్వామి సత్రాలలో పనిచేస్తున్న 54 మందిని విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో ఏఐటియుసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుంది అందుకు త్వరలో ప్రణాళిక రూపొందిస్తామని ఆయన అన్నారు.అలా కాకుండా టీటీడీ కాంటాక్ట్ కార్మికులలో ఏ ఒక్కరిని విధులలో నుంచి తొలగించినా ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని వారి పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుంది అని ఆయన అన్నారు. తిరుపతి గోవిందరాజస్వామి సత్రాల్లో పనిచేస్తున్న 54 మంది టీటీడీ కాంటాక్ట్ కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం సరైనది కాదని వెంటనే వారందరినీ విధుల్లోకి తీసుకోవాలి అని టిటిడి కాంట్రాక్టర్ ను ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా గోవిందరాజ స్వామి సత్రాలలో పనిచేస్తున్న 54 మందితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది.గౌరవ అధ్యక్షులుగా ఎన్. డి రవి, గౌరవ సలహాదారుగా సిహెచ్. శివకుమార్ ,అధ్యక్షురాలు గా-కె. ద్రాక్షాయని కార్యదర్శిగా- కే అరుణ, వర్కింగ్ పెసిడెంట్‌గా డి. సరిత,కోశాధికారిగా -ఎన్ శివమ్మ ఉపాధ్యక్షులుగా -(5)ఏ గంగులమ్మ, గీత ,పి వనజ, ఏం గీత, ఎసహాయ కార్యదర్శులు గా(5)-ఎన్ వెంకట రత్నమ్మ, పి జ్యోతి, లక్ష్మమ్మ, ఏం సరిత ,సి అమ్ములు 15 మందితో సమితి సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది.గోవిందరాజస్వామి సత్రాలలో పనిచేస్తున్న 54 మందిని విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో ఏఐటియుసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుంది అందుకు త్వరలో ప్రణాళిక రూపొందిస్తామని ఆయన అన్నారు

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 11, డిసెంబరు 2023 8పేజీలు





కామ్రేడ్ కన్నం రాజేంద్రన్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర–చిత్తూరు: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కన్నం రాజేంద్రన్ మరణం పట్ల సిపిఐ చిత్తూరు జిల్లా సమితి తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేసింది కామ్రేడ్ కన్నం రాజేంద్రన్ చిత్రపటానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు కే.మణి ,ఏఐటియుసి చిత్తూరు నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర ,దళిత హక్కుల పోరాట సమితి చిత్తూరు నగర అధ్యక్షులు పి .గజేంద్రబాబు, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. బాలాజీ రావు, చాంద్ బాషా లు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ కామ్రేడ్ కన్నం రాజేంద్రన్ మరణం భారత కమ్యూనిస్టు పార్టీ కేరళ రాష్ట్ర సమితికే కాకుండా జాతీయ పార్టీ కీ కూడ తీరని లోటు అన్నారు. ఆయన కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీకి అభివృద్ధికి , కార్మికుల సంక్షేమం కోసం ప్రజా సమస్యల పై పోరాటాలు చేశారని కొనియాడారు. కామ్రేడ్ కన్నం రాజేంద్రన్ చిత్రపటం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని తెలియజేశారు. అతని కుటుంబానికి చిత్తూరు జిల్లా పార్టీ సమితి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహిద్దాం

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సంపూర్ణ ఆరోగ్యం ఇచ్చే సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహిద్దామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీసీడ్స్ కార్యాలయ ఆవరణలోఏపీటీడీ ఆధ్వర్యంలో ఆదివారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు బియ్యపు మధుసూదనరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అతిథులకు ఏపీ గొర్రెల మేకల పెంపకదారుల ఫెడరేషన్ చైర్మన్ ప్రకాష్ యాదవ్ స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ... రైతులు పండించే పంటల మీదనే ప్రజల ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. ప్రాంతాలు, నేల స్వభావాన్ని బట్టి రైతులు పంటను పండించాలన్నారు. రసాయన పురుగు మందులు వాడటం వలన వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయన అవశేషాలు ఉండిపోవడం వల్ల ప్రజలకు అనారోగ్యం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందుకే రైతులు ప్రకృతి వ్యవసాయం పెంచాలన్నారు. ఇక ఎమ్మెల్యే బియ్యపు మధు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సదస్సు ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటలతోనే అందరం ఆరోగ్యంగా జీవించగలమన్నారు. గతంలో ఆవు పేడ ఎరువు , వృక్ష సంబంధ వ్యర్థాలు మురగపెట్టి ఎరువుగా తయారు చేసి దాన్ని పొలాల్లో చల్లి పంట పండించే వాళ్ళన్నారు. అందుకే పెద్దలు ఆరోగ్యంగా ఉంటూ 80 నుంచి 90ఏళ్ళు జీవించగలుగుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సాగులో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని ఆయన సూచించారు. తొట్టంబేడు మండలం పూడి గ్రామానికి చెందిన శ్యామ్ అనే రైతు ప్రకృతి వ్యవసాయం ద్వారా 30 ఎకరాల్లో పండిస్తున్నారని అతని దగ్గర ధాన్యం కొనుక్కోవడానికి జనాలు పోటీ పడుతున్నారన్నారు. ఆరోగ్యంతో పాటు సంపద కూడా ప్రకృతి వ్యవసాయంలో లభిస్తుందన్నారు. అందుకే ప్రకృతి వ్యవసాయంలో అందరూ ముందుగా కళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ఐ పి టి ఎఫ్ శాస్త్రవేత్త డాక్టర్ మోహన్ కృష్ణారెడ్డి, అంజూరు తారక శ్రీనివాసులు, ఉన్నం వాసు నాయుడు, వెంకట సుబ్బారెడ్డి, ముత్యాల పార్థసారథి, వయ్యాల కృష్ణారెడ్డి, బత్తి రెడ్డి, మణి నాయుడు, ప్రభాకర్ రెడ్డి, రమణయ్య యాదవ్, వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, చంద్రయ్య నాయుడు, రెడ్డి శేఖర్ , భాస్కర్, సుమతి, శివ కుమార్ యాదవ్, పఠాన్ ఫరీద్, పసల కృష్ణయ్య, పవన్ పాల్గొన్నారు.

రైతుల జీవితాలతో చెలగాటం

వైఎస్సార్ జలకళను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాధికారులు

విశాలాంధ్ర -బాలాయపల్లి: దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు అనేలాగా ఉంది వైస్సార్ జలకళ లబ్ధిదారులు పరిస్థితి జలకళ పథకంతో తమ కష్టాలు కొంతైనా తీరుతాయని భావించిన రైతులకు ప్రభుత్వ అధికారులు తీరు తీవ్ర నిరాశ కలిగించింది.మండల వ్యాప్తంగా వ్యాప్తంగా 452 మంది రైతులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోగా 351మంది కి మాత్రమే వి ఆర్ వో అప్రువల్స్ ఇచ్చారు. మిగిలిన 101మందిని పెండింగ్ లో పెట్టారు.2021లో జలకళ ద్వారా నమోదు చేసుకున్న రైతులు బోర్లు వేస్తారు తమ జీవితాలు బాగుపడతాయి అని ఆశగా ఎదురు చూస్తున్న వారి ఆశలు అడియాసలు అయ్యాయి. బాలాయపల్లి మండలం మెట్ట ప్రాంతం కావడం తో భూములు ఉన్నా నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని వేలాది నిమ్మచెట్లు ఎండ పెట్టు కున్నారు. బోర్లు వేసుకునే ఆర్థిక స్థోమత లేని చిన్న, సన్న కారు రైతులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2020లో చేసిన ప్రకటనతో ఆనందం గా సచివాలయల కి పోయి జలకళ ద్వారా నమోదు చేసుకోగా ఇప్పటివరకు వాళ్ళకి వి ఆర్ వో ఆమోదం లభించలేదు.

ఈ పథకానికి అర్హులు ఎవ్వరు?

వైఎస్ఆర్ జలకళ కోసం రైతులు తమ పరిధిలోని గ్రామ వాలంటీర్ల ద్వారా.. లబ్ధిదారుడు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు కాపీతో గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అలాగే ఆన్‌లైన్‌లోనూ అప్లై చేసుకునే వీలు ఉంది. రైతులు చేసుకున్న దరఖాస్తులు గ్రామ సచివాలయం స్థాయిలో వీఆర్వో పరిశీలిస్తారు. అక్కడి నుంచి డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సదరు దరఖాస్తులను భూగర్భ జలాల సర్వే కోసం ముందుగా జియోలజిస్ట్‌కు పంపుతారు. సాంకేతికంగా దానిని జియోలజీ విభాగం పరిశీలించి అనుమతి ఇవ్వగానే డ్వామా అసిస్టెంట్ పిడి సదరు దరఖాస్తుకు పరిపాలనా అనుమతి ఇస్తారు. బోరు డ్రిల్లింగ్ వేసేముందు రైతు పొలంలో హైడ్రోలాయోలాజికల్, జియోఫిజికల్ సర్వే నిర్వహిస్తారు. ఆ తర్వాతే బోర్లు వేస్తారు. సదరు అనుమతి అనంతరం కాంట్రాక్టర్ డ్రిల్లింగ్ సైట్ లో బోరుబావులను తవ్వుతారు. బోరుబావుల సక్సెస్ శాతంను బట్టి కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపులు జరుపుతారు. రైతుకు కనిష్టంగా 2.5 ఎకరాలు, గరిష్టంగా 5 ఎకరాల లోపు భూమి ఉండాలి. ఒకవేళ లేకపోతే రైతులకు అంత భూమి లేకపోతే పక్కనే ఉన్నవారితో కలిసి బోరు వేయించుకునే అవకాశం కల్పించారు. అంతేకాదు ఆ భూమిలో అంతకు ముందు ఎలాంటి బోరు బావి నిర్మాణం చేపట్టి ఉండకూడదు. ఈ పథకం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసింది. ఏ రోజు రైతు పొలంలో బోర్ డ్రిల్లింగ్ చేస్తారో అది కూడా అటు రైతు ఫోన్‌కు ఎస్ఎంఎస్ ద్వారా, ఇటు వాలంటీర్ల ద్వారా కూడా సమాచారం అందిస్తారు. ఒకవేళ మొదటిసారి బోర్ డ్రిల్లింగ్ లో నీరు పడక విఫలం అయితే, మరోసారి బోర్ కోసం నిపుణుడైన జియోలజిస్ట్ నిర్దేశించిన ప్రాంతంలో డ్రిల్లింగ్ చేసేందుకు అవకాశం కల్పించారు.కానీ మండలం లో 451మంది నమోదు చేసుకుంటే వి ఆర్ వో అప్రూవల్ చేసింది 351 మంది రైతులు కాగా జియాలజిస్ట్ సర్వే చేసింది 155 మాత్రమే. అందులో బోర్లు వేసింది 25మాత్రమే మిగిలిన లబ్ధిదారులు ఆశ గా ఎదురు చూస్తున్నారు.2024 ఎన్నికల కోడ్ లోపల తమకు బోర్లు వేయాలని రైతులు అభ్యర్థిస్తున్నారు. వారి విన్నపం ప్రభుత్వ అధికారులు కు ఇప్పటి కైనా వినిపిస్తుందో లేదో చూడాలి

నేడు గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా కేంద్రంలో జరుగు గ్రీవెన్స్ డే కార్యక్రమం సోమవారం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతవారం తుఫాన్ కారణంగా గ్రీవెన్స్ డే రద్దు చేయడం జరిగింద ని, అయితే ఈవారం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

బాబు అరెస్టు ను నిరసిస్తూ ధర్నా చేపట్టిన వారికి పోలీసు నోటీసులు

విశాలాంధ్ర – రామకుప్పం : స్కిల్ డెవలప్మెంట్ కేసు లో చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేశారని శాంతియుతంగా నిరసన తెలియజేసినందుకు పోలీసులు 41 మంది పై కేసులు నమోదు చేశారు ఇందుకు సంబంధించి ఆదివారం 41 మంది తెలుగు దేశం పార్టీ శ్రేణులకు పోలీసులు ఆదివారం నోటీసులు జారీ చేశారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పై అక్రమ కేసులు బనాయించి ఆయనకు మానసికంగా వేధింపులకు గురి చేయడం తగదని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసినందుకు తమ పార్టీ శ్రేణులపై కేసులు బనాయించడం దారుణమని ప్రజా సమస్యలు పట్టని ఈ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ కార్యాలయం

కార్తీక 'గౌడ 'వనమాహోత్సవంలో సంస్కృతిక కార్యక్రమం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ :తిరుపతి పట్టణంలో ఘనంగా కార్తీక గౌడ వనమహోత్సవం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్పర్సన్ కేజే శాంతి, రాష్ట్ర వైకాపా ట్రేడ్ యూనియన్ సెక్రెటరీ కేజే కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారికి కల్లుగీత కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కేజే శాంతి,కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేజే శాంతి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీల అభివృద్ధిపై నడుస్తున్నారని తెలియజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర-వాల్మీకిపురం:-చంద్రబాబుతోనే భవిష్యత్తు అని తెదేపా నేతలు అన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వాల్మీకిపురంలోని బ్రాహ్మణ వీధి హసన్ ఖనవీధి రిలయన్స్ టవర్ వీధులలో మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం మల్లికార్జున్రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ క ఇంటింటా కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సు ప్రయాణము, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, నిరుద్యోగులకు నెలకు 3000 రుణ సహాయం, మహిళలకు 18000రుణ సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వలిగట్ల వెంకటరమణ ,రాజేంద్ర ఆచారి, పి వి నారాయణ, బోక్కసం రామకృష్ణ ,ఆనంద, కోసూరి రమేష్, కువైట్ సయ్యద్ భాష, డిష్ బ్రదర్స్, హనీఫ్ ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన రోడ్లు, కాజ్ వే పనులు

సీఎం, కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి అధికార యంత్రం: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి

విశాలాంధ్ర-పుత్తూరు: తుఫాను కు కొట్టుకుపోయిన రోడ్లు, కాజ్ వే పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. ఆదివారం ఎమ్మెల్యే పిచ్చాటూరు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో తుఫాను బాధితులను అన్నీ విధాలుగా ఆదుకుంటామన్నారు పంటలు నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించడానికి జగనన్న ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బరోసా కల్పించారు తుఫాను నష్టం పై తాను ముఖ్యమంత్రికి ఇచ్చిన వినతులకు తక్షణం స్పందించి అందరిని ఆదుకోవాలని, రోడ్లు కాజ్ వే లకు తక్షణం మరమ్మత్తు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి గారికి జగనన్న ఆదేశాలు జారీ చేశారన్నారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ సైతం కోతకు గురైన రోడ్లు, కాజ్ వే లను తక్షణం మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారన్నారు అలాగే విద్యుత్ సమస్యపై విద్యుత్ శాఖ సిఎండి నియోజకవర్గంలో పర్యటించి ప్రత్యక్షంగా తుఫాను నష్టం పై ఆరా తీశారు అన్నారు కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఎస్ ఈ నియోజకవర్గంలోని ఏడి, ఏఈ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ యుద్ధ ప్రాతిపదికన నెలవాలిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు చేపట్టి విద్యుత్ ను పునరుద్ధరించారన్నారు తుఫాను కు దెబ్బతిన్న నారాయణవనం మండలం పాలమంగళం కాజ్ వే, పిచ్చాటూరు మండలం అడవి కండ్రిగ రోడ్డు, కేవీబీ పురం మండలం సీకే పూడి కాజ్ వే, నాగలాపురం మండలం ద్వారకా నగర్ కాజ్ వే, సత్యవేడు మండలం వి ఆర్ కండ్రిగ కాజ్ వే, వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలం లలో కోతకు గురైన రోడ్లు, కాజ్ వే పనులు తక్షణం ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.వీటితోపాటు ఇతర తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఏర్పడ్డ సమస్యలను తక్షణం పరిష్కరించాలని, బాధితులను ఎమ్మెల్యే సూచించారు.

వైసిపి ప్రభుత్వ అవినీతి పాలనపై జనసేన ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర – ఏర్పేడు: వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదు రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను , దోపిడీలను వివరిస్తూ జనసేన నాయకులు జనసేన ఇంచార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి ప్రచారం 15వ రోజు కార్యక్రమును ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, కందాడ పంచాయతీలోని, కందాడ హరిజనవాడ, యస్.టి.కాలనీ, చెన్నప్ప గుంట యస్.టి.కాలనీ, రాచపాలెం గ్రామంలో రోజు ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదు రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను , దోపిడీలను వివరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఓటు వేసి గెలిపించినందుకు వైసీపీ పార్టీ ఒక్క పని కూడా చెయ్యలేదు అని గ్రామంలో పలు సమస్యలు సి. సి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, స్ట్రీట్ లైట్లు, పారిశుధ్యం తదితర సమస్యలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 3–6 నెలల్లో గ్రామాల్లో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు వినుత మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, నితీష్ కుమార్, లోక రాయల్, మునిశేఖర్, నాయకులు, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, శారద, రవి కుమార్ రెడ్డి,చిన్న మునయ్యా, పేట చిరంజీవి, పేట చంద్ర శేఖర్, జ్యోతి రామ్, రాజేష్ , సురేష్, సూర్య జనసైనికులు, వంశీ, రాజశేఖర్, దినేష్, గోపి,ఈశ్వర్, స్థానిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు హెల్త్ అసిస్టెంట్ లుగా ప్రమోషన్ ఇవ్వాలి

ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి,ఉప ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-పీలేరు:-గత నాలుగు సంవత్సరాలుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న హెల్త్ సెక్రెటరీలకు గ్రేడ్ -3 నుంచి మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ గా ప్రమోషన్ ఇవ్వాలని, ఆన్ లైన్ యాపులు కుదించి, పనిభారం తగ్గించాలని ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి,ఉప ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారుఆదివారం పీలేరు స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలు గత నాలుగు సంవత్సరాలుగా సాదారణ బదిలీలు లేక ఇబ్బంది పడుతున్నారని, సచివాలయాల్లో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులకు బదిలీలు అవకాశం కల్పించాలని, హెల్త్ సెక్రెటరీలకు మ్యాచ్ వల్ బదిలీలు ఇచ్చారని దీని వల్ల ఎలాంటి ఉపయోగం లేదని,సాదరణ బదిలీలు అవకాశం కల్పించాలని కోరారు.హెల్త్ సెక్రెటరీలుగా గ్రేడ్ -3 నుంచి మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ గా ప్రమోషన్ అవకాశం కల్పించాలని కోరారు.ఆన్ లైన్ యాపులు ఎక్కువగా ఉండటం కారణంగా హెల్త్ సెక్రెటరీలు గర్భవతులకు, పసిపిల్లలకు, ప్రజలకు చేయాల్సిన పనులు ఆలస్యం అవుతుందని, అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారని అన్నారు.యూనిఫాం అలవెన్సులు ఇవ్వాలని, నాలుగు సంవత్సరాలుగా హెల్త్ సెక్రెటరీస్ సమస్యలు రాష్ట్ర స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకుపోతున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు.కరోనా సమయంలో ఎవరు చేయని విధంగా గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలు విధులు నిర్వహించారని అనేక మంది హెల్త్ సెక్రెటరీలు పనిభారం కారణంగా ప్రాణాలు కోల్పోయారన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రెటరీలు రమాదేవి,సరిత, దివ్య ధీపిక, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం నీరుకారుస్తున్న మోదీ సర్కారు

పాత కథే చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం

విశాలాంధ్ర – దక్కలి : ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్ర పన్నుతున్నది. విపక్ష పాలిత రాష్ట్రా లకు బకాయిలు చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తు న్నది. మరోవైపు పారదర్శకత పేరుతో డిజిటలై జేషన్ చేస్తూ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నది. ఇంకోవైపు నిధుల కేటాయింపు, విడుదలలోనూ కోత విధిస్తున్నది. ఈ పథకం రూ.6,146.93 కోట్ల లోటుతో నడుస్తున్నదని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వెబ్‌సైట్‌లో ఇటీవల పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈ పథకం కోసం కేంద్రం రూ.60 వేల కోట్లు కేటాయించింది.బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ఇది 18 శాతం తక్కువ. అలాగే గతేడాది బడ్జెట్‌తో పోలిస్తే 33 శాతం తక్కువ. ఈ నేపథ్యంలో గత నెల 15న రూ.23 వేల కోట్ల సప్లిమెంటరీ బడ్జెట్ కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక శాఖను సంప్రదించింది. అయితే డిమాండ్‌కు తగినట్టు ఈ పథకానికి బడ్జెట్ కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 93.5 శాతం నిధులను రాష్ట్రాలకు విడుదల చేశామని గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేశ్ కుమార్ సింగ్ ఇటీవల వెల్లడించారు. పథకం నిర్వహణకు రూ.6,146 కోట్ల లోటు ఎందుకు ఏర్పడిందో ఆయన సమాధానం ఇవ్వలేదు. ఈ ఏడాది జూలై 31 నాటికి కేంద్రం 18 రాష్ట్రాలకు మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.6,366 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది.

కేంద్రం ప్రతి ఏడాదీ ఇదే 'కథ' చెప్తున్నదని.. డిమాండ్ ఆధారిత పథకమని చెప్తూనే బడ్జెట్ కోతలు విధిస్తున్నదని లావణ్య తమంగ్ అనే పరిశోధకురాలు వెల్లడించారు. 'సాధారణంగా సప్లిమెంటరీ బడ్జెట్ సరిపడినంత ఉండదు. శీతాకాలంలో మాత్రమే దాన్ని ఆమోదిస్తారు' అని తెలిపారు. అందుబాటులో ఉన్న నిధులు తగ్గిపోతే బకాయిలు పెరిగిపోతాయని.. తద్వారా పనుల కేటాయింపు కూడా తగ్గిపోతుందని ఆమె విశ్లేషించారు.

కేంద్ర బకాయిలపై తృణమూల్ పోరుబాట

పశ్చిమ బెంగాల్‌కు రూ.6,907 కోట్ల ఉపాధి హామీ నిధుల బకాయిలు వెంటనే నిధులు విడుదల చేయాలని టీఎంసీ శ్రేణులు ఢిల్లీలో నిరసన చేపట్టాయి. కోల్‌కతాలో రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగాయి. అయినా కేంద్రం స్పందించడం లేదు. 'చట్ట స్ఫూర్తిని కేంద్రం పాటించాలనుకోవడం లేదు. 2021 డిసెంబర్ 24 నుంచి కేంద్రం పశ్చిమ బెంగాల్‌కు నిధుల విడుదల ఆపేసింది. కానీ 2022 మార్చి 9 వరకు చట్టంలో సెక్షన్ 27ను పొందుప రచలేదు. ఈ సెక్షన్ ప్రకారం పథకం అమలుకు సంబంధించి ఫిర్యాదులు వస్తే నిధుల విడుదలను నిలుపుదల చేసే అధికారం కేంద్రానికి ఉంటుంది' అని పశ్చిమ బెంగాల్ సీఎం సలహాదారు, మాజీ ఆర్థిక మంత్రి అమిత్ మిత్రా తెలిపారు. అన్యా యంగా కేంద్రం నిలిపేసిన నిధులపై వడ్డీ చెల్లించా లని ఆయన డిమాండ్ చేశారు బకాయిలపై ఇప్పటికే కొన్ని ఎన్జీవోలు కోర్టును ఆశ్రయించాయి. కోర్టు తీర్పును అనుసరించి తదుపరి కార్యాచరణ చేపట్టాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భావిస్తున్నది.

బకాయిలు వెంటనే చెల్లించండి

'ఉపాధి' పని దినాలను 100 నుంచి 150కి పెంచాలని కర్ణాటక సర్కారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో కరువు పరిస్థితుల దృష్ట్యా పని దినాల సంఖ్యను పెంచాలని కోరింది. రాష్ట్రానికి కేంద్రం విడుదల చేయాల్సిన రూ.475 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.కేంద్ర బృందం కర్ణాటకలో పర్య టించి కరువు తీవ్రతను అంచనా వేసింది.

బడుగు, బలహీనవర్గాలకు అండాదండ తెలుగుదేశం పార్టీ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ 72వ బూత్ కళ్యాణపురం ఎస్టీ కాలనీలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంఛార్జ్ గాలి జీవరత్నం నాయుడు నగరి నియోజకవర్గం పుత్తూరు మునిసిపాలిటీ 19వ యూనిట్ ఇంఛార్జ్ ఈశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో బూత్ నంబర్ 72లో భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలపై పట్టణ పార్టీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ ప్రజలకు వివరించారు. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా.అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3వేల రూపాయలు.బీసీలకు రక్షణ చట్టం పూర్ టు రిచ్ పథకం గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, 20వ వార్డు ఇంఛార్జ్ హేమాద్రి, బూత్ ఇంఛార్జులు గాలి గోపీనాథ్, వినోద్ కుమార్ యాదవ్, పుత్తూరు రూరల్ పార్టీ మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, షణ్ముగం, చిలకమ్మ, లక్ష్మీ, నిర్మల, గంగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శక్తి పీఠాన్ని దర్శించిన టిటిడి ఇఓ

విశాలాంధ్ర–రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలో ఉన్న శక్తి పీఠం మరకత మణికాళీకా దేవిని ఆదివారం తిరుమల తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం కార్యనిర్వహణాధికారి ఎ ధర్మారెడ్డి దర్శించుకున్నారు ముందుగా ఆలయ ప్రాంగణంలో చేరుకున్న ఇఓకు ఆలయం నిర్వాహకులు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద మహాస్వామి, మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామి వార్ల ఆశీర్వాదం అందుకుని అక్కడ కొలువైన దేవీదేవతలకు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించి, శ్రీ శక్తి పీఠ పూర్వవైభవాన్ని అడిగి తెలుసుకుని కొండల నడుమ ప్రశాంత వాతావరణంలోని రాయలు వారి సన్నిధిలో ఆలయం నిర్మించి మరకత కాళిక దేవిని ప్రతిష్టింపచేసి వచ్చే భక్తులకు దర్శనం భాగ్యం కల్పించడం ద్వారా కార్యనిర్వాకులు అభినందనీయులైన కొనియాడారు అదేవిధంగా అమ్మవారిని దర్శించుకోవడం స్వామీజీ మాతాజీల ఆశీర్వాదం తీసుకోవడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు

తుపాను ప్రభావంతో అరుణానది కాజ్‌వే మరమ్మతులు పనులు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలంలోని ఆదివారం ఉదయం యుద్ద ప్రాతిపదికన కాజ్‌వే మరమ్మత్తులు తుఫాను ప్రభావంతో అరుణానది ఉధృతికి దెబ్బతిన్న లోలెవల్ కాజ్‌వేలను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరిస్తున్నట్లు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్ తెలిపారు. ఆదివారం పీఆర్ ప్రాజెక్ట్ డీఈ ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన మండలంలో తుఫాను దెబ్బకు కొట్టుకుపోయిన తుంబూరు, పాలంగళం నార్త్ కాజ్‌వేలను పరిశీలించారు. సుమన్‌కుమార్, సర్పంచ్ సాయిరవిలు చొరవ తీసుకుని పాలమంగళం నార్త్ కాజ్‌వేపై బోల్డర్ల గ్రావెల్‌తో రాకపోకలకు సిద్ధం చేశారు. సుమన్‌కుమార్ రూ 10 వేలను సాయం అందివ్వగా, సాయిరవి 30 ట్రాక్టర్ ట్రక్కుల గ్రావెల్‌ను కాజ్‌వేకు మరమ్మత్తులు చేసి ఆదివారం సాయంత్రానికి పూర్తి చేశారు. కొట్టుకుపోయిన తుంబూరు కాజ్‌వేపై ఇసుక బస్తాలతో రాకపోకలకు దారిని సిద్ధం చేయాలని సుమన్‌కుమార్ సూచించారు. అరుణానది ప్రవాహానికి వరుసగా మూడు సార్లు కోతకు గురవుతున్న తుంబూరు కాజ్‌వేకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని సుమన్‌కుమార్ డీఈ ప్రభాకర్ రెడ్డిని కోరారు.

చల్లావారిపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారికి కుంభాభిషేకం

విశాలాంధ్ర– రామచంద్రాపురం: మండలంలోని, సొరకాయలపాలెం పంచాయతీ, చల్లావారిపల్లిలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ ఆలయం నిర్మాణం చేసి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్తులు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి రంగ రంగ వైభవంగా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కుంభాభిషేకానికి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి స్వాగతం పలికారు. శ్రీ ముత్యాలమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, ప్రత్యేక ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు పులివర్తి నాని పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ముందుగా చల్లావారిపల్లి గ్రామానికి చేరుకున్న పులివర్తి నాని కి టిడిపి కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి, దుశ్శాలువలతో సత్కరించి ఎనలేని అభిమానాన్ని చాటుకున్నారు. యువత బాణాసంచాతో, డప్పుల మోతలతో పురవీధులలో హోరెత్తించారు. ఆలయ పూజారి, కమిటీ సభ్యులతో కలిసి పూర్ణకుంభంతో పులివర్తి నానికి ఘన స్వాగతం పలికారు. శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలను అందజేసి నానిని ఆశీర్వాదం చేసారు. ప్రజలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పులివర్తనాని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, చిన్నబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉమాపతి నాయుడు, కొట్టే నరసింహారెడ్డి మండల నాయకులు నాధముని యాదవ్,కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, కొల్లంగుంట మునిరామిరెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్,చెంగయ్య యాదవ్, చంద్రబాబు, ఇ వెంకటముని, మోహన్,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఇతరులు పాల్గొన్నారు.

పలువురికి పులివర్తి సుధా రెడ్డి నివాళి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో మృతి చెందిన పలువురికి చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ఆదివారం నివాళు లర్పించారు. లింగన పల్లి గ్రామపంచాయతీ కను ముందరపల్లికి చెందిన రామచంద్రనాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సుధా రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు .అనంతరం పెద్దపైన పల్లి గ్రామపంచాయతీ శంఖం పల్లికి వెళ్లి విద్యుత్ షాక్ తో మృతి చెందిన వాలంటీరు సుభాషిని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు స్థానిక టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర – రామకుప్పం : మండల పరిధిలోని కెంచన బల్ల గ్రామ పంచాయతీ కి చెందిన జెంబుకుంట గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ జెండాను రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు చంద్రబాబు నాయుడికి లక్ష ఓట్ల మెజారిటీ సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు కార్యక్రమంలో నరసింహ, గుణశేఖర్, విశ్వనాథ్, వెంకటరమణ, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా మహిళా కార్యకర్త మృతి

కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని జవుకపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త సుంద రమ్మ ఆదివారం అకాల మరణం చెందడం తో విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి అక్కడికి చేరుకుని మృతదేహానికి నివాళు లు అర్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు పది వేల రూపాయల నగదును అందజేశారు కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా వెలసివున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి ఆదివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్రీ ఏవి.ధర్మారెడ్డి, విజివో శ్రీ నంద కిషోర్, పేష్కర్ శ్రీశ్రీహరి, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి వైభవంగా ప్రత్యేక అభిషేకం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని నడకమార్గం చెంత వెలసివున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి వైభవంగా ఆదివారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో స్వాతి తిరునక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం లయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో మూలమూర్తికి ఉదయం అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌కు ఏఐటీయుసీ యూనియన్ అండ

విశాలాంధ్ర- వరదయ్య పాలెం: తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పంచాయతీ విట్టయ్యపాలెం గ్రామ ఆశావర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ భర్త మురళి 42 సం అనారోగ్య కారణంగా మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న ఆశా వర్కర్లనీ పరామర్శించిన ఆశా వర్కర్ ఏఐటీయూసీ నాయకులు వాణి.చంద్ర ఇటీవల ఇటయ్యపాలెం గ్రామంలో ఆశా వర్కర్ లక్ష్మి భర్త మరణించిన విషయం తెలుసుకొని ఏఐటీయూసీ నాయకులు వెళ్లి పరామర్శించి యూనియన్ తరపున మీ కుటుంబానికి అండగా ఉంటూ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు

ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుడిపాల: నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ , నేషనల్ కన్వీనర్ బుల్లెట్ రవి గారు, రాష్ట్ర అధ్యక్షులు కె. రమణ కుమార్ గారు ఆదేశాలు మేరకు చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. ధనంజయ నాయుడు గారు, గుడిపాల మండల ప్రెసిడెంట్ జి కోదండ నాయుడు మరియు వైస్ ప్రెసిడెంట్ టి. ప్రతాప్ ఆధ్వర్యంలో ఈరోజు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యమానికి రాష్ట్ర, నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గం మరియు మండల నాయకులు హాజరు అయ్యారు, నేషనల్ కన్వీనర్ బుల్లెట్ రవి గారు సౌత్ ఇండియా చైర్మన్ వి.టి. భాస్కర్ గారు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. పూర్ణచంద్రా రెడ్డి గారు హాజరై కేక్ కట్ చేసిన అనంతరం ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మనిషి మనిషిగా జీవించడానికి కొన్ని ప్రాథమిక హక్కులు అవసరమని వాటి కొరకై పోరాడడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధమని తెలియజేశారు, మా సభ్యులు అంతర్రాష్ట్ర మరియు రాష్ట్ర మరియు జిల్లాలో, ప్రతి మండలాల్లో సభ్యులు ఉన్నారని ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించినటువంటి మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడినచో మా దృష్టికి తీసుకొచ్చినచో ఎటువంటి సమస్య అయినా పరిష్కరిస్తామని తెలియజేశారు, అదేవిధంగా మా దృష్టికి మానవ హక్కుల ఉల్లంఘన పై సమస్యలు వచ్చినట్లయితే సుమోటోగా స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు, అనంతరం గత నెలలో నూతనంగా సభ్యత్వం పొందిన వారికి ఐడి కార్డులు ఇచ్చారు,చిత్తూరు జిల్లాలో అన్ని మండలాల్లోనూ ఎవరైనా నూతనంగా చేరాలనుకున్నవాళ్లు సోషల్ సర్వీస్ చేయదలచిన వాళ్ళు సభ్యత్వం పొందడానికి మమ్మల్ని సంప్రదించవలసినదిగా కోరుకుంటున్నామని చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. ధనంజయ నాయుడు కోరారు.

బూత్ లెవల్ ఏజెంట్‌లకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-కార్వేటినగరం : గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్లకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుత్తూరు కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఇన్స్టిట్యూట్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ ఓటర్లను పోలింగ్ బూతులు వరకు వెళ్లి, ఓటు వేసే వరకు ఎలా సన్నద్ధం చెయ్యాలని వివరించారు. దొంగ ఓట్లను ఎలా అరికట్టాలి, పోలింగ్ బూత్లలో ఏ విధంగా ప్రవర్తించాలి, వైసిపి దౌర్జన్యాలను ఏ విధంగా ఎదుర్కోవాలి, ఉదయం పూట మాక్ పోలింగ్ ఎలా నిర్వహిస్తారు. పోలింగ్ అయిన వెంటనే బ్యాలెట్ బాక్సులను ఎలా తరలిస్తారు అనే అంశాలకు సంబంధించి బూత్ కమిటీ ఏజెంట్లకు క్షుణ్ణంగా వివరించారు.ఒక మనిషి ఒక విలువ అదే ఒక ఓటు దానిని సక్రమ పద్ధతిలో వినియోగించాలని ఓటర్లను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులను స్వాగతిస్తున్నారని, ఇద్దరు ప్రభుత్వం కోసం ప్రజలు పరితపిస్తున్నారని, జనరంజక పాలన అందించటం ఖాయమని తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఈసారి జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవడమే జనసేన టిడిపి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, లోకేష్, యువజన కార్యదర్శి అన్నామలై, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, జిల్లా కార్యక్రమం కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శులు దేవేంద్ర, హరీష్, మండల ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మండల కార్యదర్శి మోహన్, కొట్టారువేడు పంచాయితీ అధ్యక్షులు వినోద్, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహేంద్ర, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్,రవి,కార్వేటి నగర్ మండల కార్యదర్శి మురళి, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు ముని రత్నం శెట్టి, జనసేన పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

43 మంది విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- చిత్తూరు: ప్రముఖ బహుళ జాతి సంస్థ ఆటో సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ప్రాంగణ ఎంపికలో విజయం విద్యా సంస్థకు చెందిన 43 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి తెలిపారు. కళాశాలలో ఆటో సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఉద్యోగాల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారని. ఇందులో బీకాం ,బీబీఏ మూడో సంవత్సరం చదువు తున్న విద్యార్థులు 43 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. వీరికి 1.8 లక్షల నుంచి2.4 లక్షల వార్షిక వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు .

వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట మండలం పుదూరు పంచాయితీ పరిధిలోని కుప్పర గుంట గిరిజన కాలనీలో వరద బాధితులకు ఆదివారం నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి స్థానిక వైసిపి నాయకులతో కలసి ప్రభుత్వం అందించిన వరద సహాయాన్ని అందజేశారు. సర్పంచ్ సుమతి ఆధ్వర్యంలో వరద బాధితులకు నగదు,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం సిఎం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిల్లాసి మణి, వి ఆర్ ఓ మనోజ్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బ్రాస్లెట్ ను తిరిగి భక్తుడికి అందజేత

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం లో వెలసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో హైదరాబాద్ భక్తుడు నాగమిత్ర దీప్ ఆదివారం స్వామివారి దర్శనానికి వచ్చి తిరుగు ప్రయాణంలో బ్రాస్ లైట్ పోగొట్టుకున్నాడు. వెంటనే భక్తుడు ఆలయ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఆలయ సిబ్బందికి ఈ బంగారు బ్రాస్లెట్ దొరకగానే భక్తుడిని పిలిపించి బంగారు బ్రాస్లేట్ కు సంబంధించి తగిన గుర్తులు చెప్పడంతో ఆలయ సూపరింటెండెంట్ వెంకటస్వామి సెక్యూరిటీ సిబ్బంది సమక్షం లో భక్తుడికి అందజేశారు. ఈ బ్రాస్ లైట్ బరువు 12.05 గ్రాములు కాగా సుమారు 70,000/- రూపాయలు విలువని భక్తుడు తెలిపారు. సంతోషం వ్యక్తం చేసి ఆలయ అధికారులకు, సెక్యూరిటీ సిబ్బంది కి భక్తుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డిపై చెలరేగిన జనసేన చంద్రగిరి ఇంచార్జి దేవర మనోహర

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓట్లు చేర్పులు తమపార్టీ వ్యతిరేక ఓట్లు తొలగింపు చర్యలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి పై చంద్రగిరి జనసేన ఇంచార్జ్ దేవర మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రం లో ఎక్కడా లేనంతగా చంద్రగిరి నియోజకవర్గంలో అత్యధికంగా సుమారు ఎనభై వేలు పైచిలుకు దొంగ ఓట్ల నమోదు అయ్యాయని చంద్రగిరి జనసేన ఇన్చార్జ్ మనోహర్ ఓ ప్రకటనలో ఆరోపించారు. దేవర మనోహర్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దొంగ ఓట్లే ప్రధాన ధ్యేయంగా ఒక్కొక పోలింగ్ బూత్ కి 200 ఓట్లు లెక్కన గ్రామ సచివాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వాలంటరీ వ్యవస్థను ఉపయోగించుకుని ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మొత్తం ప్రక్రియను కెవిఎస్ ఇన్ఫ్రా అనే సంస్థ పరిధిలోని ఉద్యోగుల, పేద నిరుద్యోగ యువతని గాలం వేసి ఫార్మ్ సిక్స్ లు అత్యధికంగా ఓటర్ యాప్ ద్వారా చేసి ప్రభుత్వ అధికారుల విధులకు మరియు ఓటర్ల డేటాను గందరగోళం పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. 395 పోలింగ్ బూత్ లలో ఇదే ప్రక్రియతో దొంగ ఓట్లతోనే రానున్న ఎన్నికల్లో గెలవాలనే ధ్యేయంతో, అభివృద్ధిని పక్కకు నెట్టి దోచుకోవడమే కుటుంబ అజెండాగా పెట్టుకున్నారని, యువతీ యువకుల నూతన ఓట్ల నమోదును పక్కదోవ పట్టిస్తూ ఉన్న ఓట్లను సైతం తొలగించడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే ని రానున్న ఎన్నికల్లో ఘోరంగా ఓడించి జనసేన - టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని ఆకాంక్షించారు. పలుమార్లు ప్రభుత్వాధికారుల దృష్టికి తీసికెళ్లినా ఈ విషయంపై సరైన స్పందన రాకపోవడంతో ఆధారాలతో సహా, కేంద్ర మరియు రాష్ట్ర ఎన్నికల సంఘాలకి, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, కేంద్ర శాఖలైన హోమ్, రెవెన్యూ అలాగే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ఇఆర్ఓ, ఎక్కడైతే దొంగ ఓట్లు నమోదయ్యాయి వాటిని సాంకేతిక సైబర్ క్రైమ్ సంస్థ ద్వారా దర్యాప్తు చేయాలని అలాగే వారిని శిక్షించాలని వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి , రామచంద్రాపురం మండల అధ్యక్షులు సంజీవి హరి, అర్బన్ అధ్యక్షులు యువ కిషోర్, తిరుపతి రూరల్ నాయకులు వాకా మురళి, నియోజక వర్గ నాయకులు యువరాజ్ ,రమేష్, కిరణ్, నూనె దిలీప్, వీర మహిళలు లావణ్య, చందన మరియు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో నాకు అన్యాయం జరిగింది:బోస్

రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న బోస్ ఆత్మీయ సమావేశం

పలమనేరు-విశాలాంధ్ర:పలమనేరు నియోజకవర్గం పలమనేరు పట్టణంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి సుభాష్ చంద్రబోస్ ఆదివారం మధ్యాహ్నం స్థానిక వెంకట సాయి కళ్యాణ మండపం నందుఆత్మీయ సమావేశం నిర్వహించారు. సుమారు 4 వేలు మంది అభిమానులు హాజరయ్యారు. ఈసందర్భంగా బోస్ మాట్లాడుతూ 1983లో కీర్తిశేషులు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి టిడిపికి ఎనలేని సేవలు అందించానని 2014 ఎన్నికల్లో టిడిపి తరఫున నేను వైసీపీ తరఫున అమర్నాథ్ రెడ్డి పోటీ చేయగా స్వల్ప మెజారిటీ కారణంగా ఓడిపోయానని తిరిగి 2019 ఎన్నికల్లో టిడిపి ఆదేశాల మేరకు అమర్నాథ్ రెడ్డికి సహకారాలు అందించా నన్నారు. కానీ టిడిపి అధిష్టానం స్థానిక నాయకులు నా కష్టాన్ని విస్మరించారని నేను ఆర్థికంగా చితికిపోయిన పదవులు రాకపోయినా ఏనాడు నిరుత్సాహప డకుండా పార్టీ కోసం కష్టపడిన ఫలితం లేదని ఏ పార్టీలో చేరతారని విలేకరులు ప్రశ్నించగా అభిమానులు మరియు ప్రజలతో చర్చించి ఏపార్టీలో చేరుతానోనని తెలుపుతామన్నారు. కాగా సుభాష్ చంద్రబోస్ టిడిపి పార్టీ వీడితే కచ్చితంగా వైసీపీ పార్టీకి లాభం చేకూరుతుందని ప్రజలు బహిరంగంగా చర్చించు కుంటున్నారు.

బోయకొండపై పెరిగిన భక్తుల రద్దీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ కనిపించింది కొన్నదినాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో ప్రధాన అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు అలంకరణ గావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూ లైన్ లన్నీ భక్తులతో కిటకిటలాడాయి రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక తమిళనాడు ల నుంచి విశేష సంఖ్యలో భక్తులు రావడంతో బోయకొండ భక్తజనసంద్రమైంది ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళి అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

వాలంటీర్ సుభాషిని కి మోహిత్ రెడ్డి నివాళి

20వేల రూపాయల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పాకాల : పాకాల మండలంలోని పెద్ద బయనపల్లి పంచాయతీ శంఖంపల్లిలో వాలంటీర్ గా పనిచేస్తూ శనివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తోమృతి చెందిన సుభాషిని మృతదేహానికి మోహిత్ రెడ్డి నివాళులర్పించారు. వాలంటీరు మరణ వార్తను తెలుసుకున్న మోహిత్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇప్పటివరకు అన్ని అవసరాలను దగ్గర నుండి చూసుకునే తల్లి ఇక లేదని తలచుకుంటూ భోరున విలపిస్తున్న చిన్నారులను చూసి చలించారు వారిని దగ్గరకు తీసుకుని ఓదార్చారు అత్యవసర పరిస్థితులకు వినియోగించుకోవాలని 20 వేల రూపాయల నగదును వాలంటీర్ భర్త మురళికి అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పలువురి కర్మక్రియలకు హాజరైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -పాకాల : పాకాల మండలంలో పలువురి కర్మ క్రియలకు ఆదివారం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. సామి రెడ్డి పల్లి గ్రామపంచాయతీ కసుమ ముందర పల్లెలో విశ్రాంత ఉపాధ్యాయుడు రఘునాథరెడ్డి కర్మ క్రియలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఇరం గారి పల్లె గ్రామపంచాయతీ తలారి పల్లికి చెందిన వైకాపా నాయకుడు గుణశేఖర్ తండ్రి రాజేంద్ర కర్మ క్రియలకు హాజరయ్యి రాజేంద్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కే వడ్డేపల్లి గ్రామపంచాయతీ అమ్మగారికి పల్లికి చెందిన వైకాపా నాయకుడు ఈశ్వర్ రెడ్డి తల్లి జానకమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి ఈశ్వర్రెడ్డిని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో విద్యుత్ సర్వీస్ మార్చుకోవాలి

మర్చుకోక పోతే ఉచిత వ్యవసాయ విద్యుత్ రద్దు

విశాలాంధ్ర - దక్కిలి :ఉచిత వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి. ఉచిత వ్యవసాయ విద్యుత్ సర్వీస్ ను వినియోగించే రైతులు మీ పేరు మింద బ్యాంకు పాస్ బుక్ జెరాక్స్, మీ పేరు మింద ఉన్న భూమి పాస్ బుక్ జెరాక్స్,ఆధార్ జెరాక్స్ ఈ మూ డు పత్రాలు ఆయా మండల విద్యుత్ శాఖ కార్యా లయం లో అప్లికేషన్ తీసుకోని మూడు పత్రాలు జతచేసి సంతకం చేసి అందజేయాలి.

చెరువులో పడి బాలిక మృతి

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రమాదవశాత్తు మైనర్ బాలిక చెరువుల పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చిత్తూరు నగరంలో చోటుచేసుకుంది . చిత్తూరు నగరంలోని మురుకంబట్టు అగ్రహారానికి చెందిన పవిత్ర (14) అనే మైనర్ బాలిక తన బంధువుల పిల్లలతో కలిసి మురుకంబట్టు లోని పూనేపల్లి ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్న చెరువు కట్ట వద్ద ఆడుకోవడానికి వెళ్ళింది. ప్రమాదవశాత్తు బాలిక చెరువులో పడి మునిగిపోయింది. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు చిరులోకి దిగి పవిత్రను వెలుపలికి తీసి బంధువులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

క్రిమినల్ చట్టాలకు కేంద్రం సవరణలను ఉపసంహరించాలి

విశాలాంధ్ర-తిరుపతి: క్రిమినల్ చట్టాలైన ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్ లకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలు పూర్తి అప్రజాస్వామికమని, అంతర్జాతీయ మానవ హక్కులదినమైన ఈ రోజు సాయంత్రం బాలాజి కాలనీ సిగ్నల్ దగ్గర నుండి ఎన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా బాలాజి కాలనీ బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో బాలాజి కాలనీ బస్ స్టాప్ వద్ద నిరసన తెలియజేశారు. పౌర చైతన్య వేదిక సభ్యులు ప్రతాప్ సింగ్ మరియు అజీజ్ భాషా, షేక్ జబ్బార్ మాట్లాడుతూ ప్రపంచంలోనూ, మన దేశంలోనూ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన, అణచివేతల గురించి ప్రస్తావించారు. ముఖ్యంగా అమెరికా అండతో ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా ప్రజలపై చేస్తున్న యుద్ధ దాడుల్లో మానవ హక్కులు మంట కలుస్తున్నాయని వక్తలు ధ్వజమెత్తారు. యుద్ధ నేరాలకు పాల్పడ్డ ఇజ్రాయిల్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలపై కూడా బాంబు దాడులు కురిపిస్తూ 17వేల మంది అమాయక ప్రజలను, పసిపిల్లలను, స్త్రీలను చంపేయడం, జాతి మొత్తాన్ని నిర్మూలిస్తామని ప్రకటించడం అమానుషమని వారు విమర్శించారు. మన దేశంలో కూడా బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత మానవ హక్కుల అణచివేత యధేచ్ఛగా జరుగుతుందని వారి అభిప్రాయపడ్డారు. క్రిమినల్ చట్టాలకు తెస్తున్న సవరణలు అమలైతే దేశం నియంతృత్వంలోకి నెట్టబడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సవరణలు ప్రజాస్వామ్య హక్కులను మరింతగా కాలరాచే విధంగా ఉన్నాయని, శాంతియుత నిరసనను కూడా టెర్రరిస్టు చర్యగా ముద్ర వేసే అధికారం పోలీసు అధికారులకు ఇవ్వబడిందని వారు పేర్కొన్నారు. ఈ సవరణలను తక్షణం ఉపసంహరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ఇంఛార్జి లక్ష్మీ సింగ్, రామచంద్రయ్య, హరీశ్, సుబ్బయ్య, అమీనా, తేజశ్రీ, నవీన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో వెలసి ఉన్న బేతేల్సాలోన్ చర్చిలో ఫాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో ముందుస్తు క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆశీర్వాదం మాట్లాడుతూ డిసెంబర్ మాసం యేసుప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెలను పవిత్రంగా బావించి మందిరాలపై, ప్రతి ఇంటిపై శిలువతో కూడిన స్టార్లను ఏర్పాటు చేసి ప్రభువును మహిమపరుస్తారని చెప్పారు. అనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ క్రమంలో భాగంగా క్రిస్మస్తాత వేషంలో మార్కు మురగయ్య పలువురిని ఆకట్టుకున్నారు. అదే విధంగా గ్రామ వీధుల్లో ప్రభువు యొక్క గీతాలను ఆలపిస్తూ స్టార్లతో కూడిన పతాకాలను చేపట్టి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం చర్చి ఆవరణంలో చిన్నారులచే కేక్ కట్చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్బాబు,పాస్టర్ హరిబాబు,పాస్టర్ ఫాల్(కాణిపాకం పట్టణం) విశ్వాసకులు పలువురు పాల్గొన్నారు.

కన్నం రాజేంద్రన్ మృతికి వ్య.కా.స. సంతాపం

విశాలాంధ్ర - గూడూరు : కేరళ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి కన్నం రాజేంద్రన్ మృతికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్ ఆదివారం సంతాపం ప్రకటిం చారు. ఈ సందర్భంగా గూడూరు సీపీఐ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కేరళ రాష్ట్ర సీపీఐ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పట్ల సత్వరం స్పందించే మాజీ ఎమ్మెల్యే రాజేంద్రన్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. 23 ఏళ్లకే ఏఐవైఎఫ్ కేరళ రాష్ట్ర సెక్రటరీగా ఎంపికయ్యారన్నారు. రాజేంద్రన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. రాజేంద్రన్ కుటుంబానికి ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే. నారాయణ, ఎంబేటి చంద్రయ్య, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, గౌస్ బాష తదితరులు ఉన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ : జేవీవీ

విశాలాంధ్ర - గూడూరు : జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మనపాటి శ్రీనివాసరావు దాతృత్వంలో సోమవారం ఉదయం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిరుపేద గర్భిణులకు భోజనాలు పంపిణీ చేయనున్నట్లు ఆ వేదిక అధ్యక్ష, కార్యదర్శులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జేవీవీ సభ్యులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

వృద్ధాశ్రమంలో భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు :గూడూరు రెండవ పట్టణ పరిధిలో ఉన్న అదవయ్యకాలనీ గాడ్ గ్రేస్ సొసైటీ అనాధ శరణాలయంలోని వృద్ధులు, పిల్లలకు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, విజయవాడ రైల్వే డివిజన్ డిఆర్ యుసిసి సభ్యులు, రొటేరియన్ డాక్టర్ శ్యామ సుందరరావు దాతృత్వంతో ఆదివారం ఆయన మాతృమూర్తి జ్ఞాపకార్థం భోజనం, స్వీట్స్, పండు ఫలాలను స్థానిక బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ అధ్యక్షుల ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో దాత మయూరి శ్యామ్ యాదవ్, కూరపాటి రవీంద్ర బాబు, ఆశ్రమ నిర్వాహకులు భాషాజాన్ పాల్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం

విశాలాంధ్ర - గూడూరు : దివ్యాంగులకు అండగా సింహపురి రెడ్డి సంక్షేమ సంఘనిలబడుతుందని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుడు ప్రజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో సిద్దారెడ్డి జనార్దన్ రెడ్డి దివ్యాంగుల చేయూత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత సిద్దారెడ్డి జనార్ధన్ రెడ్డి సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులు వాటిని కొనసాగిస్తున్నారన్నారు. అనంతరం దివ్యాంగులకు ఫల సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అమరావతి ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు

డయాలసిస్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : అమరావతి ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణామమని, కిడ్నీ బాధితులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు తెలిపారు. గూడూరు పట్టణంలోని అమరావతి ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిలోని సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాదరావు మాట్లాడుతూ గూడూరు పట్టణ పరిధిలో ప్రైవేటు డయాలసిస్ కేంద్రం అమరావతి ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఆరోగ్యశ్రీ హాస్పిటల్ కు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రమణయ్య పేద ప్రజల పట్ల తపన కలిగిన వ్యక్తి అన్నారు. ఆస్పత్రి ఎంతో పరిశుభ్రంగా కార్పొరేట్ స్థాయిలో నిర్వహించడం పట్ల డాక్టర్ రమణయ్య, నీలిమ దంపతులను అభినందించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ ఈ హాస్పిటల్ ను ప్రారంభించారన్నారు. దినదినాభివృద్ధి చెంది గూడూరులోనే తొలిసారిగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అమరావతి హాస్పిటల్ అధినేత డాక్టర్ రమణయ్య మాట్లాడుతూ జర్మనీ నుండి 12 డయాలసిస్ అత్యాధునిక యంత్రాలను కొనుగోలు చేశామన్నారు. ఒక్కరోజులో 25మంది రోగులకు డయాలసిస్ చేసే అవకాశం ఉందన్నారు. త్వరలోనే ఆరోగ్యశ్రీ కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. గూడూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డయాలసిస్ యూనిట్ నిర్వాహకులు

రోగులకు డయాలసిస్ చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి మున్సిపల్ కార్మికుల 'సమ్మె' ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ :ఈనెల 27 నుంచి మునిసిపల్ కార్మికుల సమ్మె నిర్వహిస్తున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ పేర్కొన్నారు.(ఏఐటీయూసీ) జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె వెళుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ మాట్లా డుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి స్కిల్డ్, అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలన్నారు.

బాబు తోనే రాష్ట్రానికి ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర-మదనపల్లి : నియోజకవర్గం నిమ్మ నపల్లి మండలం మం డల పార్టీ అధ్యక్షులు పుర్ర వెంకటరమణ అధ్య క్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకటేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి పాల్గొన్నారు.ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 రూపాయలు అందించబడునని ప్రజలకు తెలియజేశారు , రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన పార్టీలను గెలిపించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు.

వరద బాధితులకు జమల్ల దంపతుల చేయూత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని కోనేటి మిట్టలో ఆదివారం వరద బాధితులకు బియ్యం, నిత్యావసర వస్తువులను జమల్ల వాసు, సుకన్య దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులను సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదుకుంటున్నారని,ఎవరూ అధైర్య పడవద్దని తెలిపారు. తుఫానుతో నీట మునిగిన ప్రాంతాల్లో ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో భాగంగానే గూడూరులోని జాండ్రవీధి, కోనేటిమిట్ట, వాములమిట్ట ప్రాంతాల్లో స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ సూచన మేరకు 18మంది బాధితులకు 25కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కిలో నూనె, కిలో ఎర్రగడ్డలు వంతున అందించారు. ఈ కార్యక్రమంలో కేదారి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణకు వ్యక్తి గత శ్రద్ధను పాటించాలి

తిప్పవరపాడు సర్పంచ్ బేబీ రాణి సూచన

విశాలాంధ్ర - గూడూరు : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గ్రామాల్లో వరద నీరు ప్రవహించి పరిసరాలన్నీ కలుషితమయ్యాయని వాటి వల్ల వ్యాధుల ప్రబలకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా పారిశుధ్య నిర్వహణకు కృషి చేయాలని తిప్పవరపాడు గ్రామ సర్పంచ్ దాసరి బేబీ రాణి పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు గూడూరు మండల పరిధిలోని తిప్పవరపాడు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయితీ సెక్రటరీ కోటేశ్వరావు పర్యవేక్షణలో పారిశుద్ధ పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, వర్షాలుకురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం క్షీణించి, దోమలు విజ్రుంభించి సీజనల్ వ్యాధులు విజ్రుంభించే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని, ముందస్తు చర్యల్లో భాగంగా మురుగు నీటి కాలువలను, ప్రధాన వీధులను శుభ్ర పరిచారు. గ్రామాలలో కాలువలను శుభ్రపరుస్తుందన్నారు. అనంతరం కాలువలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లి దోమలు వ్యాప్తి చెందకుండా అరికడుతున్నామన్నారు. పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన తడి చెత్త, పొడి చెత్త డస్ట్ బిన్లను వాడి పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది గోపాలన్న రాజ్యం:బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో రాబోయేది గోపాలన్న రాజ్యమని తెలుగుదేశం పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి జోస్యం చెప్పారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 34వ వార్డులో పర్యటించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తుఫానుతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండు చేశారు. వచ్చే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, యూనిట్ ఇంచార్జి ఆర్ముగం, వార్డు నాయకులు వెంకటరమణ, హరి, రాజేంద్ర, సాయి కుమార్, ముని ఉదయ్, బాషా, కుమార్, రుషెస్, సత్రవాడ ప్రవీణ్, మునిరాజా నాయుడు, షాకీర్ అలీ, గుర్రప్ప శెట్టి, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కే వి ప్రతాప్, కాసారం రమేష్, ప్రతాప్ రెడ్డి, మునిక్రిష్ణ, సుధాకర్ రెడ్డి, ప్రకాష్ నాయుడు, ఉమేష్ రావు, వెంకటరమణ, నాగరాజు, జిలానీ, సుబ్బారెడ్డి, జయప్రకాశ్, యం యస్ రెడ్డి, వజ్రం కిషోర్, డి వి నారాయణ, ఖాదర్ బాషా, మీర్జా, భాస్కర్ గౌడ్, దేవి మోహన్, మురళి, దిలీప్, ముని సుబ్బా రెడ్డి, సురేష్, షఫీ, కరీం,అస్లత్, పవన్ నాయుడు, సురేష్ నాయుడు, కిట్టు, దయాకర్, శివారెడ్డి, యశ్వంత్, పవన్, సాయి నాయుడు, బాలాజీ రెడ్డి, సిద్దులయ్య, హేమంత్, లక్ష్మణ్, రామకృష్ణ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మహాప్రస్థానం కోసం అంబులెన్సు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మహాప్రస్థానం కోసం అంబులెన్సు అందుబాటులో ఉంచాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, ఫుడ్ అండ్ సేఫ్టీ హెల్త్ కో-ఆర్డి నేటరు హరీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముక్కంటి ఆలయానికి సంబంధించి రెండు అంబులెన్సులు ఉన్నాయని... అందులో ఒకటి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి కేటాయించాలని వారు కోరారు. ఈ సమస్యను ఇప్పటికే శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహాప్రస్థానం కోసం అంబులెన్సును ఏర్పాటు చేయడానికి వీరందరూ సానుకూలంగా స్పందించారన్నారు. వారు హామీ ఇచ్చి సుమారు నెల రోజులు అవుతున్నప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో అంబులెన్సు అందుబాటులో లేకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అనారోగ్యంతో ఎవరైనా తుదిశ్వాస విడిచితే ప్రైవేటు అంబులెన్సులను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ప్రైవేటు అంబులెన్సుల వారు రూ.వేలకు వేలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ భారం పేదలు భరించలేక పోతున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో పురపాలక సంఘం వారు శవాలను తరలించాల్సి వస్తోందన్నారు. ఈ దారుణ పరిస్థితులు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధుల దృష్టికి రావడంతో పెద్దల దృష్టికి తీసుకెళ్లాల్సి వచ్చిందన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఇకనైనా స్పందించి మానవతా దృక్పథంతో ఆలోచించి మహాప్రస్థానం కోసం ఆలయ అంబులెన్సు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పులివర్తి నాని

విశాలాంధ్ర -పాకాల : పాకాల మండలానికి చెందిన నూతన వధూవరులు జ్ఞానేంద్ర , ప్రణతి లను చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పులివర్తి నాని ఆదివారం ఆశీర్వదించారు. మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీ మొరవపల్లికి చెందిన జ్ఞానేంద్ర, ప్రణతిలకు ఇటీవల వివాహమైంది. ఆదివారం వరుడి స్వగృహంలో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి పులివర్తి నాని హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు స్థానిక టిడిపి , జనసేన నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కాసరం గిరిజనకాలనీలో ఆదివారం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తుఫాను బాధితులు, గ్రామానికి చెందిన 30 కుటుంబాలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇటీవల కురిసిన మిచౌంగ్ తుఫానుతో కాసరం గిరిజన కాలనీ వాసులు చాలా నష్ట పోయారు. ఈ విషయం తెలుసుకున్న కలవగుంట భరత్ రెడ్డి గిరిజన కాలనీకి వెళ్లారు. వారికి తనవంతు సాయంగా దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సంద్ర మహేష్, రోమాల గురువారెడ్డి, రోమాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంపూర్ణమ్మ, ప్రజా ప్రతి, ప్రతాప్, పరుశురాం, విజయ్, సుబ్బయ్య, రాము, కిష్టయ్య, బాలాజీ, వంశీ, హేమంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణమ్మ నదీ హారతి ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ మంగళవారం నిర్వహించనున్న స్వర్ణమ్మ నదీ హారతి ఏర్పాట్లను ఆదివారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ... నదీ హారతి ముక్కంటి ఆలయ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 40- 50 అడుగులతో నదిహారతి ఇవ్వడానికి అనుగుణంగా వేదిక ఏర్పాటు చేస్తున్నామన్నారు. వర్షంతో ఇబ్బంది లేకుండా సిమెంట్ వరలతో వేదికను తయారు చేస్తున్నామన్నారు. ఈ వేదిక ద్వారా స్వర్ణ మహా హారతిని సామాన్య భక్తులు తిలకించ వచ్చన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా లైటింగ్ డెకరేషన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ కిషోర్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, బాలాజీ, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భరద్వాజ తీర్థంలో కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాళహస్తి పట్టణ శివారులోని భరద్వాజతీర్థంలో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్తీక వనభోజనాలను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్తీక వనభోజనాల ప్రాముఖ్యతను వివరించారు. అంతకు మునుపు ఆలయ పురోహితులు భరద్వాజతీర్థంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ

హెల్త్ కేర్ ట్రస్ట్ ఇంఛార్జి జెసిగా పెంచల కిషోర్

విశాలాంధ్ర-తిరుపతి: : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టరు డికె బాలాజీ ఆదివారం జాయింట్ కలెక్టర్ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సిఈఓ గా తిరుపతి జెసి డికె బాలాజీ బదిలీ అయిన నేపథ్యంలో వారు నేటి ఆదివారం జెసి బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. తదుపరి రెగ్యులర్ జెసి నియమించబడే వరకు డిఆర్ఓ పెంచల కిషోర్ ఇంఛార్జి జెసి గా కొనసాగనున్నారు.

శ్రీకృష్ణ ఆశ్రమంలో కార్తీక వన భోజనం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: వరదయ్య పాలెం మండలం, తొండం బట్టు పంచాయతి లోని అంబికాపురం గ్రామంలో శ్రీకృష్ణాశ్రమమం నందు కార్తీక మాసం సందర్భంగా కార్తీక దామోదర స్వామికి పూజచేసి వన భోజన కార్యక్రమం నిర్వహించినారు.పేరం వెంకటసుబ్బానాయుడు,బంగారు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గోపూజ,ఉసిరి(నెల్లి)చెట్టుకు పూజ,కార్తీక దామోదర స్వామికి పూజలు నిర్వహించి,వనభోజనం కార్యక్రమం నిర్వహించారు.శ్రీరామకృష్ణమూర్తి కార్యక్రమం విశిష్టతను తెలియజేసి పూజలు జరిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పేదలకు సాయం చేయడంలో ఆనందం
సురేంద్ర యాదవ్

విశాలాంధ్ర-తొట్టంబేడు: తన సంపాదనలో కొంత పేదల కోసం ఖర్చు చేయడం ఆనందంగా ఉందని టీడీపీ బీసీ సెల్ విభాగం మండలాధ్యక్షుడు సురేంద్ర యాదవ్ అన్నారు. సురేంద్ర యాదవ్ కుమార్తెలు హృతిక, మైథిలీ జన్మదినం పురస్కరించుకుని ఆదివారం తొట్టంబేడు మండలం శివనాథపురం అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ తన కుమార్తెల జన్మదినం నాడు ప్రతి యేటా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో పేదలకు సాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గాలి మురళినాయుడు, ఆశ్రమ నిర్వాహకురాలు భూలక్ష్మి, టీడీపీ నాయకులు సత్రవాడ ప్రవీణ్, ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ
ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ

విశాలాంధ్ర-రేణిగుంట: తుఫాన్ బాధితులకు ఎప్పుడూ అండగా ఉంటుందని సంస్థ అధ్యక్షుడు జులియన్ రాజు తెలిపారు. రేణిగుంట మండలం అనాసంపల్లి ఎస్టీ కాలనీ, మల్లీమడుగు ఎస్టి కాలనీలలోని తుఫాన్ బాధితులకు అమెజాన్, డొనేట్‌కార్ట్ సౌజన్యంతో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బియ్యం, పది రకాల నిత్యావసర సరుకులు, దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జులియన్ రాజు మాట్లాడుతూ డొనేట్‌కార్ట్, అమెజాన్ వారు తుఫాన్ బాధితులకు అండగా నిలిచారని తెలిపారు. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కూలి పనితోనే జీవనం సాగించే నిరుపేదలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఇంతటి విపత్తు సమయంలో పేదలకు సహాయం చేసే బాధ్యతను ఆషా సంస్థకు ఇచ్చినందుకు డొనేట్‌కార్ట్, అమెజాన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ సుశీలమ్మ, గ్రామ పెద్దలు పురుషోత్తం రెడ్డి, మిథున్, మునిరత్నం, ఆశా వర్కర్ ప్రభావతి, ఆషా సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, ఆషా సిబ్బంది శ్రీనివాసులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: కాయ కష్టం చేసి కడుపుకు తినో తినకనో కూడపెట్టిన డబ్బులను అగ్రిగోల్డ్ కంపెనీలో ఇంటి స్థలాల కోసం డబ్బులు వెచ్చించి మోసపోయిన రైతులు 2017 వ సంవత్సరంలో దీక్ష చేస్తుండగా దీక్షా శిబిరానికి జగన్మోహన్ రెడ్డి వచ్చి వారిని పరామర్శించి నేను విన్నాను నేను కన్నాను నేను చూశానని మీకు నేను అధికారంలోకి రాగానే న్యాయం చేస్తానని నమ్మబలికి ప్రస్తుతం నిండా ముంచేసారని అగ్రిగోల్డ్ బాధితులు ఆవేదన వెళ్ళగక్కారు. చంద్రగిరి మండలం ముంగిలిపట్టు ఎం. కొత్తపల్లి సమీపంలోని అగ్రిగోల్డ్ వెంచర్ల వద్ద ఆదివారం గణేష్ వనం ఫ్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సత్యాగ్రహ దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ వనం ఫ్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ 2013 సంవత్సరంలో కంపెనీ చెప్పిన సదుద్దేశంతో దాదాపు 400 ప్లాట్ లకు డబ్బులు కట్టి ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాక తామంతా అగోరిస్తున్నామని హైకోర్టులో కేసు వేసామని ప్రస్తుతం వేలూరు న్యాయస్థానంలో కేసు నడుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. జగనన్న కాలనీ అని చెప్పి వేల ఎకరాల భూమిని కోట్ల మంది లబ్ధిదారులకు ఇస్తున్నారే కానీ గణేష్ వనంకు సంబంధించి న్యాయం చేయలేదన్నారు. గణేష్ వనం కు సంబంధించి మిగతా వెంచర్స్ ఏం ఉన్నాయో సుమారు 20వేల మంది కస్టమర్లు రిజిస్ట్రేషన్ కావాల్సిన వారు ఉన్నారని పేర్కొన్నారు. దాదాపు 750 కోట్ల రూపాయలు కోర్టు ఖాతాకు వస్తాదనే భావించిన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి మా ఆవేదనను విన్నవించాలని అనేక పర్యాయాలు ప్రయత్నించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మా వైపు కన్నెత్తి చూడలేకపోవటం దురదృష్టకరమన్నారు. బాధితులంతా లక్షల సంఖ్యలో ఉన్నామని వారికి ఒక్కొక్కరికి సుమారు 5 ఓట్లు ఉన్నా రానున్న ఎన్నికల్లో అగ్రిగోల్డ్ బాధితులకు ఎవరు న్యాయం చేస్తారో వారికే తమ ఓట్లు చేస్తామని ఖరాకండిగా చెప్పారు.

ఆ జ్ఞాపకాలన్నీ మధురాతి మధురం

98 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక-డైట్‌లో సందడే సందడి

విశాలాంధ్ర-కార్వేటినగరం: వీరంతా జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో 1984-85 సంవత్సరంలో టీటీసీ శిక్షణ పొంది కోర్సు పూర్తి అవ్వగానే ఎవ్వరికీ వారు ఉపాధ్యాయులుగా కొలువు దీరారు. అనంతరం ఉద్యోగ రీత్య వారికి అనుకూలమైన ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఎక్కడో, ఒక్కరో ఇద్దరు కలుసుకున్న చోట ఎవ్వరు ఎక్కడున్నారు. ఎం చేస్తున్నారు. ఎలా ఉన్నారని కుశల ప్రశ్నలు వేసుకుంటూ సంతోషాలను పంచుకునేవారు. అయితే సుమారు 38 సంవత్సరాల తరువాత ఒక ఫోన్కాల్ తమ చిన్ననాటి తీపి జ్ఞాపకాలు గుర్తు కొచ్చింది.ఓరేయ్ నేనురా నీ టీటీసీ మెంట్ డంఖా హమీద్ ని మనం కలసి టీటీసీ కళాశాలలో మళ్లీ కలుసుకోవడానికి ఏర్పాటు చేస్తున్నాం. నువ్వు తప్పకుండా. రావాలి అన్న మాట విని పొన్నురంగం ఒక్కసారిగా 16 ఏళ్ల పిల్లవాడిలా మారిపోయాడు. ఎన్నాళ్లు అయ్యింది నీతో మాట్లాడి. మళ్లీ మాట్లాడుతానని, మళ్లీ మన స్నేహితులను కలుస్తామని గాని నేను ఊహించలేదు వారు కుశల ప్రశ్నలు వేసుకున్నారు. డైట్లో 10వ తేదీ ఆదివారం జరుపుకున్న పూర్వవిద్యార్థుల సమ్మేళన సమావేశానికి ఆనాటి టీటీసీ శిక్షణ చేసిన ఛాత్రోపాధ్యాయులు ఒక్క చోట కలవడంతో వారికి ఆనాటి జ్ఞాపకాలు గుర్తుకొచ్చి స్నేహితులతో కలిసి చేసి చిలిపి చేష్టలు, గురువులు కొట్టి దెబ్బలను గుర్తు చేసుకుంటూ ఒక్కరిపై ఒక్కడు కుటుంబ విషయాలపై కుశల ప్రశ్నలు వేసుకుంటూ చిన్నపిల్లలా మారడంతో డైట్ ఆవరణంలో సందడివాతావరణం. నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డైట్ ప్రిన్సిపాల్ (తిరుపతి జిల్లా డీఈవొ) శేఖర్ మాట్లాడుతూ టీటీసీ ప్రారంభం నుంచి నేటి వరకు జిల్లా విద్యాశిక్షణా సంస్థలో ఛాత్రోపాధాయులుగా శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ గురువులు సేవలు అందించడం కార్వేటినగరం గొప్పతనాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఉపాధ్యాయులుగా కొలువు దీరిన మనమందరం మరెంతో మంది విద్యార్థులను గురువులుగా మార్చి సమాజంలో గురువుల యొక్క గొప్పతనాన్ని చాటాలని సూచించారు. అనంతరం డైట్ ప్రిన్సిపాలుగా విధులు నిర్వహించి మృతి చెందిన పుల్లారెడ్డి, బ్రహ్మయ్య చిత్రపటాలను నివాళ్లు అర్పించారు. అలాగే గురువులైన డాక్టర్ యోగానందం.సుగుణకుమారి, ప్రభాకర్రెడ్డి లను శాలువలు కప్పి గజమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డీవైఈవో చంద్రశే ఖర్, నిర్వాహకులు డాక్టర్ విజియులురెడ్డి (డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్) ఢాంఖా హమీద్బాష, వేణుగోపాల్, పొన్నురంగం, వెంకటేష్ పాల్గొన్నారు.

భరద్వాజ తీర్ధంలో పూజలకు అనుమతి ఇవ్వండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : భరద్వాజ తీర్ధంలో పూజలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మునీశ్వర స్వామి భక్త బృందం ఆదివారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. శ్రీకాళహస్తి భరద్వాజ తీర్ధం లోబావిలో ఎన్నో ఏళ్లుగా పూర్వీకుల నుండి వస్తున్న సాంప్రదాయం మునీశ్వర స్వామి, గుర్రప్ప స్వామి , చెంచు, లక్ష్మమ్మ కుల ఇంటి దేవుళ్లకు పొంగళ్ళు, యాటలో పెట్టి పూజించుకునేవాళ్లు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. శ్రీకాళహస్తి దేవస్థానం వారు కొన్ని షరతులతో, పూజలు చేసుకోమని చెబుతుండడంతో భరద్వాజ తీర్ధంలో మునీశ్వర స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం ఇచ్చి పూజలు చేసుకొనేదానికి అనుమతి ఇప్పించవలసిందిగా కోరారు. దానికి ఎమ్మెల్యే సుముఖంగా స్పందించి దేవాదాయ కమిషనర్ కు వెంటనే ఉత్తర్వులు పంపించి అనుమతి తీసుకోవాల్సిందిగా శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసుకి తెలిపి వెంటనే చైర్మన్ 10 రోజుల లోపల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునీశ్వర స్వామి భక్త బృందం సభ్యులు మేకలమున్నా, అంజురు రాజ.సంజక్కుల మురళి.వంకాయల సిద్దులయ్య, భీమాలమునికృష్ణ, జీవ, అక్కులగురుమూర్తి ,సాయి ఫ్యాన్సీముని. శ్రీను, శివ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నగర మేయర్ ను నిలదీసిన ప్రజలు

విశాలాంధ్ర -చిత్తూరు: నగర మేయర్ ఆముదాను చిత్తూరు నగరంలోని 39 వ డివిజన్ లోని పెద్ద దళితవాడ ప్రజలు పలు సమస్యలపై నిలదీశారు . ఆదివారం నగర మేయర్ 39 వ డివిజన్ లో పర్యటించారు. పెద్ద దళితవాడలో పర్యటిస్తున్న సందర్భంగా అక్కడి దెబ్బ తిన్న మురికి కాల్వలు మురికి నీళ్లు ప్రవహించక నిల్వలు ఉన్న మురికి నీళ్ల కాలువలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. అస్తవ్యస్తంగా ఉన్న మురికి కాలువల వల్ల దోమలు విజృంభించి రోగాలు బారిన పడుతున్నట్లు మేయర్ కు తెలిపారు. తక్షణమే స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన మేయర్ ఈ విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలను తెలియజేసి వారి సహకారంతో మురికి కాలువలు నిర్మాణం చేపట్టడానికి, మురికి నీళ్లు కాలువల్లో నిలువ లేకుండా ప్రవహించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు ,దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి పెనుమూరు బాబు, వాలంటీర్లు, మహిళలు సమస్యలను మేయర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు.

తుఫాను నష్టాన్ని సీఎం జగన్‌కు వివరించిన ఎమ్మెల్యే

అందరినీ ఆదుకుంటామని సీఎం హామీ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం,సత్యవేడు నియోజకవర్గంలో తుఫాను నష్ట, బాధిత వివరాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీసుకెళ్లారు. వరద బాధితులను పరామర్శించడానికి సూలూరు పేట నియోజకవర్గం విద్యానగర్ కు సీఎం జగన్మోహన్ రెడ్డి విచ్చేశారుఈ క్రమంలో ముందే విద్యానగర్ కు చేరుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం సీఎం జగనన్నకు సత్యవేడు నియోజకవర్గంలో పంట నష్టం, కోతకు గురైన రోడ్లు, కాజ్ వే లు, వరద బాధిత కుటుంబాల వివరాలను ముఖ్యమంత్రికి అందించారు.ఇందులో ప్రధానంగా కేవీబీ పురం మండలం కలత్తూరుతో పాటు అరుణా నది, కాళంగి నది, వాగులు, వంకలు ఆనుకొని ఉన్న ప్రాంతాలు, పంట పొలాలు వరదకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని వివరించారు అలాగే కేవీబీ పురం మండలం లోని సీకే పూడి వంతెన, సత్యవేడు మండలం వి.ఆర్ కండ్రిగ వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే, నాగలాపురం మండలం ద్వారకా నగర్ వద్ద ఉన్న కాజ్ వే కొట్టుకుపోయి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు నాగలాపురం టి పి కోట రోడ్డు వరద ధాటికి పూర్తిగా ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీఎం జగనన్నకు ఎమ్మెల్యే వివరించారు తుఫాను బీభత్సానికి నియోజకవర్గంలో పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లిందని, గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకని ప్రజలు నిరాశ్రయుల్యారని సీఎం జగనన్నకు వివరించారు.ఇప్పటికే నిరాశ్రయులకు బియ్యం, నిత్యావసర వస్తువుల తో పాటు తక్షణ ఆర్థిక సాయం కూడా అందించామని ఎమ్మెల్యే వివరించారు.తన వినతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తుఫాను కు నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకోవడానికి, ధ్వంసమైన రోడ్లను, కాజ్ వే లను బాగు చేయడానికి చర్యలు చేపట్టాలని పక్కనే ఉన్న సీఎం సహాయ కార్యదర్శి భరత్ గుప్తను జగనన్న ఆదేశించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించుకుందాం

-డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బియ్యపు మధుసూదనరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని రోటరీక్లబ్ లో ఆదివారం రత్నంరెడ్డి ఆధ్వర్యంలో బీసీ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీ రామారావు తర్వాత రాష్ట్రంలో బీసీలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 64 శాతం రిజర్వేషన్ లో పదవులను కట్టబెట్టారన్నారు. శ్రీకాళహస్తిలో శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి బీసీలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. బీసీలకు ఆత్మగౌరవం తెప్పించిన వైసీపీ చిత్తూరు జిల్లాలో రెండు ఎమ్మెల్సీలు ఇచ్చారన్నారు. బీసీలందరూ ఏకమై మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, పురుషోత్తం గౌడ్, బుజ్జి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధురెడ్డి, వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, గాంధీ, ఉమా సింగ్, న్యాయవాది లక్ష్మీపతి రెడ్డి, తపాలా దామోదర్ రెడ్డి, బజాజ్ మురళి కృష్ణారెడ్డి, కిట్టు మేస్త్రీ, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.